జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 24-8-2025 పేజీలు : 9

## రక్షకులకే రక్షణ కరువు..!



5

- నేరస్తుల గుండెల్లో రైలు
- పరిగెత్తించిన పోలీసులకి అవమానం
- మద్యం మత్తులో పోలీసులపై దాడికి దిగడం దారుణం
- 100 డైల్ వస్తే వెళ్లిన కానిస్టేబుల్ ల పై దాడి
- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి

# నేడు కాంగ్రెస్ జనహిత పాదయాత్ర



కరీంనగర్: కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జనహిత పాదయాత్ర ఆదివారం జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గంలో జరగనున్నది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చేస్తున్న ఈ పాదయాత్రకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ప్రస్తుత ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మాజీ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి జిల్లా పరిధిలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర ముఖ్య నేతలందరూ ఈ పాదయాత్రలో పాల్గొననున్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు వీరంతా గంగాధర మండలం కురిక్యాలకు చేరుకుంటారు. కురిక్యాలలో జెండా ఎగురవేసిన అనంతరం వాహనాల్లో ఉప్పరమల్యాలకు వెళ్తారు. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి పాదయాత్రగా బయల్దేరి కురిక్యాల మీదుగా 5 కిలోమీటర్లు యాత్ర నిర్వహించి మధురానగర్ చేరుకుంటారు. అక్కడ జరిగే రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడతారు. రాత్రి అదే గ్రామానికి చెందిన మ్యాక వినోద్ అనే దళిత నాయకుడి ఇంట్లో అందరూ బస చేస్తారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో శ్రమదానం చేస్తారు. శ్రమదానం అనంతరం వెంకటాయపల్లికి చేరుకుని అక్కడ ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ నేతలు, శ్రేణులతో సమావేశం నిర్వహిస్తారు. ప్రతి ఉమ్మడి జిల్లా పరిధిలో ఒక నియోజవకర్గంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా చొప్పదండిలో దీనిని ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని కాంగ్రెస్ నేతలు, శ్రేణులు, ప్రజాప్రతినిధులందరూ ఈ యాత్రలో పాల్గొంటారు.



## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి
- సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.
- డీజే లకు అనుమతులు లేవు.
- గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం
- వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మిగతా 8లో...



## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

2

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించిన యువకులు

**కోనరావుపేటబీ ఆగస్టు.23(ప్రజా జ్యోతి):** రోడ్డుకు అడ్డంగా చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని యువకులు ముందుకు వచ్చి చెట్ల కొమ్మలను తొలగించారు. కోనరావుపేట మండలం వట్టిమల్ల లో ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట్లు వేపుగా పెరిగి కొమ్మలు రోడ్డుకు అడ్డంగా వ్యాపించాయి. దీంతో గ్రామానికి చెందిన నవ చైతన్య యూత్ సభ్యులు శ్రమదానం చేసి చెట్ల కొమ్ములను తొలగించారు. సనుగుల రోడ్డు నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు ప్రమాదకరంగా ఉన్న చెట్లకొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గుండా శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షుడు ప్రణయ్, సభ్యులు గణేష్, విజయ్, మనోజ్, యశ్వంత్,జశ్వంత్, కార్తీక్, రాజేష్, శశి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## మార్గదర్శి పాఠశాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కోనరావుపేట: ఆగస్టు.23(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం కొలనూరు గొల్లపల్లిలోని మార్గదర్శి విద్యా నికేతన్ పాఠశాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే క్రీడను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మండల చిరంజీవి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు



**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లా కేంద్రం అరవింద నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా గత 15 సంవత్సరాల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న, శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శనివారంరోజున శ్రావణమాసం చివరి రోజున ఎంతో వైభవంగా, సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం, ఆహ్లాదకరమైన వాతావరణంలో రాజ్యలక్ష్మి అపార్ట మెంటులో ఘనంగా నిర్వహించారు శనివారం 2025 ఆగస్ట్ 23 న ముగింపు సందర్భంగా భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రంముఖ్యకార్యవర్గనిర్వాహకులు,గుడికందుల శ్రీనివాస్, బోనగిరి శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపాధి కల్పించేందుకు పనుల జాతర కార్యక్రమం ఎంతో దోహదపడుతుంది

**ఎంపీడీవో ఎంపీవో**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 23:** ప్రజలకు పని కల్పించేందుకు పనుల జాతర కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని మండల అభివృద్ధి అధికారి పూర్ణచందర్రావు ఎంపీ ఓ మహమ్మద్ హరిఫ్ ప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్మండల కేంద్రంతో పాటు కూనారం గ్రామాల్లో పనుల జాతర గ్రామసభ ను శనివారం రోజున నిర్వహించారు ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో చేసిన పనులను ప్రస్తుతం చేయబోయే పనులను ప్రజలకు వివరించారు నూతనంగా చేపట్టబోయే పనుల కు ఎంపీడీవో భూమి పూజ చేశారు నూరు రోజులు పని చేసిన వారిని సన్మానించారు.



## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు ...జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు-23: (ప్రజా జ్యోతి):**
సిరిసిల్లలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పీస్ కమిటి సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబి పండుగ, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం కార్యక్రమాలు సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 4న వేములవాడలో, సెప్టెంబర్ 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనం జరగాలని, దానికి తగిన విధంగా రెవెన్యూ,, నీటిపారుదల, పోలీస్ ఫిషరీస్ , ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాలకు నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఎటువంటి కోతలు లేకుండా కొనసాగాలని, నిమజ్జనం పాయింట్లు వద్ద పవర్ జనరేటర్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 3 చొప్పున క్రేన్లు, 10 మంది చోప్పున గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు సిరిసిల్ల పట్టణంలో 1, వేములవాడ పట్టణంలో 1 అగ్నిమాపక వాహనం, ఇతర ప్రాంతాలకు టూ వీలర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ మూసి వేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు



చేయాలని, బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని , త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వినాయక మండపాల వద్ద సరైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి అనువైన ప్రాంతాలను పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది సహకారంతో గుర్తించాలని కలెక్టర్ పంచాయతీ అధికారిని ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను, మిద్ ఉల్ నబీ పండుగ నిర్వహించేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి, గణేష్ నిమజ్జనం కలిసి వస్తున్న నేపథ్యంలో మతసామరస్యం దెబ్బతినకుండా పకడ్బందీ భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల, ఆగస్టు 23, ప్రజా జ్యోతి:**
మండల కేంద్రం అంగడి బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్ల ను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు .
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,దారం ఆదిరెడ్డి ,ముత్యం శంకర్ గౌడ్, శనిగారపు తిరుపతి, లక్ష్మణా చారి ,ముత్యాల రామలింగారెడ్డి, తోట్ల చంద్రశేఖర్ ,మ్యాక లక్ష్మణ్, ముత్యాల నరసింహారెడ్డి, గడికొప్పుల రమేష్, దూడం రామాంజనేయులు, కటకం వినయ్, నులుగొండ సురేష్, పృద్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

## ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

**రూరల్ సీఐ మొగిలి**

**ఎస్సై ఉపేంద్ర చారి**

**తంగళ్ళపల్లి ఆగస్టు 23: (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ మొగిలి అన్నారు. శనివారం మండలంలోని ఇంపీరియల్ గార్డెన్ లో గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, మండపంలో డిజే సౌండ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వినాయకుని నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని. నిమజ్జనం రోజున ఉదయం నుండే గణేష్ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు.తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పోలీస్



ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్ర చారి, గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# యెల్లారెడ్డిపేట జూనియర్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అశ్విని హాస్పిటల్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపరీక్ష, కంటి పరీక్ష, బీపీ, హిమోగ్లోబిన్ తదితర పరీక్షలు విద్యార్థులకు ఉచితంగా చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చక్కగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశానికి ఉపయోగపడతారు" అని అన్నారు. పేద, సామాన్య కుటుంబాల నుండి చదువుకొనే విద్యార్థులకు మెరుగైన విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని తెలిపారు. వైద్యశిబిరం నిర్వహించిన అశ్విని హాస్పిటల్ డాక్టర్ గోవర్ధనం సత్యనారాయణ స్వామి, డాక్టర్ అభినయ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి, డాక్టర్ అభినయ్, డాక్టర్ మహేష్, కంటి నిపుణుడు నవనీత్, వైద్య సిబ్బంది హరీష్, రమేష్, శ్యామల, ప్రసన్న, అరవింద్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గజ్జెల





గంగాధర్, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శురాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, నీరటి విష్ణుప్రసాద్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది ఎం.డి. తాజోద్దీన్, షాహీన సుల్తానా, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



**కోనరావుపేట: ఆగస్టు 23.(ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి అన్నారు కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వాహకులకు పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డీజే లు మండపంలో పెట్టవద్దని డిజె సౌండ్ లతో అలా పెట్టడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని సూచించారు అలాగే వినాయక నిమజ్జనం రోజున శోభయాత్రలో శాంతియుత వాతావరణం లో నిమజ్జనం చేసుకోవాలని ప్రతి ఒక్క మండపలలో ఉదయం నుండి గణేశుని శోభాయాత్ర జరుపుకోవాలని అలా చేయడం వలన ప్రజలు భక్తులు గణేశుని శోభయాత్రను తిలకిస్తారని అర్ధరాత్రి కావడం వలన భక్తులు గాని ప్రజలు గానీ ఉండలేక పోతారని ముందుగానే శోభాయాత్ర నిర్వహించాలని కోరారు తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల లో ఎలాంటి ఆవాంచనయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసు శాఖకు తెలియపరచాలని కోరారు.

# ఎల్లారెడ్డిపేటలో మోడీ కానుక సైకిల్ పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామంలో "మోడీ కానుక" సైకిల్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి నేతృత్వం వహించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కృష్ణహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "విద్యార్థులు ఈ సైకిళ్లను సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు, జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, ఉపాధ్యక్షులు బైరగోని బాలగౌడ్, మల్లారం మహేష్, శాగ లక్ష్మణ్‌తో పాటు జిల్లా, మండల నాయకులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూతురే కొడుకై...తండ్రి చితికి నిప్పు

## మంగళపల్లిలో విషాదం

**కోనరావుపేట: ఆగస్టు.23(ప్రజా జ్యోతి):** కూతురే కొడుకై ...కన్నతండ్రి చితికి నిప్పు పెట్టిన విషాద ఘటన





రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మంగళపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాపాల రాజు (38) స్థానికంగా అసిస్టెంట్ హెల్పర్ గా పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యం పాలై శుక్రవారం రాత్రి మృతి చెందాడు.మృతునికి భార్య లత,ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురు అశ్విత తండ్రి చితికి నిప్పు పెట్టిన సంఘటన చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నిజామాబాద్ లో చోరీ

**కోనరావుపేట: ఆగస్టు 23.(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన ముష్కం లింబాద్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు తాళం వేసి ఉన్న ఇంటి తలుపును లేపి ఇంట్లోకి చొరబడి బెడ్ రూమ్ లోని బీరువా నుండి రూ.28 వేలు, రూ.11900 విలువగా 17 తులాల వెండి నీ దొంగలు ఎత్తుకెళ్లారని లింబాద్రి వాపోయాడు.పోలీసులకు ఫిర్యాదు





చేయగా ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎస్ పి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న మల్యాల ఎస్ ఐ

మల్యాల ,ఆగస్టు 23 ,ప్రజా జ్యోతి: జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ శనివారం అందుకున్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ అన్ని విభాగాలలో జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ ఎస్ఐ గా నరేష్ కుమార్ ను అభినందించి ప్రశాంత పత్రాన్ని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ అందజేశారు.



## విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటాం

**ఎసర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం.**



జగిత్యాల టౌన్,ఆగస్టు 23, (ప్రజాజ్యోతి): విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటూ,విద్యుత్ వినియోగదారులకు,ముఖ్యంగా రైతులకు విద్యుత్ పట్ల అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెడింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు.అందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపడుతూ,చైతన్యం కల్పిస్తున్నామని వివరించారు.జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ అధికారులను సేఫ్టీ అధికారులు గా నియమించి విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని అన్నారు.రైతుల సమస్యలను విని వారి సమస్యలను పరిష్కరించడానికి "విద్యుత్ అధికారుల పోలం బాట " కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని.ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు లూజ్ లైన్లు 651 పునరుద్దరించామని వంగిన పోల్ లు 380 సరి చేశామని,మధ్య స్థంబాలు 1833 నెలకొల్పామని,ఎంతో మంచి సత్ఫలితాలు ఇస్తుందని చెప్పారు . లో లెవెల్ లైన్ క్రాసింగ్ 403,డబల్ ఫీడింగ్ పాయింట్లను 157 మార్చమని చెప్పారు.తక్కువ ఎత్తులో ఉన్న 173 డీటీఆర్ ప్లింత లను ఎత్తు పెంచమని చెప్పారు.జన సామర్థ్యం ప్రదేశాలలో భద్రత సూచనల బోర్డ్ లు ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు.ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటిని యుద్ధ ప్రాతిపదికన సరి చేస్తున్నమని చెప్పారు.నిరంతర శిక్షణ,భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణను ఒక సంకల్పంగా తీసుకొని అన్ని చర్యలు తీసుకుంటూ జీరో ప్రమాదాల లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్,ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి: జగిత్యాల పట్టణంలో2025 ఆగస్ట్ 24 ఆదివారం రోజున ఈ క్రింది ప్రాంతాల్లో ఉదయం 10:00 నుండి ఉదయం 11:30 గంటల వరకు జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్ 1సెక్షన్ పరిధిలో లైన్ నిర్వహణ దృష్ట్యా వెంకటాద్రి నగర్,నవ దుర్గా నగర్ గోవిందపల్లి భాగ్య నగర్ ఆర్ ఎస్ టి నగర్, గణేష్ నగర్ కరీంనగర్ రోడ్ సాయిరాం నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది.వినియోగదారులు మాతో సహకరించ గలరు అలాగే ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 09:30 గంటల వరకు జగిత్యాల 11 కె వి 5 ఫీడర్ మెంటనెన్సు వర్క్ దృష్ట్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్ 1 సెక్షన్ పరిధిలో గల అరవింద్ నగర్, కృష్ణ నగర్, సాయిరాంనగర్, వీక్లీ బజార్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును,కావున వినియోగదారులు సహకరించగలరు అని విద్యుత్ శాఖడివిజనల్ ఇంజనీర్ కె గంగారాం జగిత్యాల్ వారు తెలిపారు.

# రక్షకులకే రక్షణ కరువు..!

- నేరస్తుల గుండెల్లో రైలు పరిగెత్తించిన పోలీసులకి అవమానం
- మద్యం మత్తులో పోలీసులపై దాడికి దిగడం దారుణం
- 100 డైల్ వస్తే వెళ్లిన కానిస్టేబుల్ ల పై దాడి
- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి



కోరుట్ల ఆగస్ట్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి: పోలీస్.. ఆ పేరు వింటేనే నేరస్తుల గుండెల్లో రైళ్లు పరుగెట్టేవి. తప్పు చేయని వారు కూడా పోలీసుని చూస్తే టెన్షన్ పడే పరిస్థితులు ఉండేవి. కాలం మారింది. తప్పు చేసినా పోలీసులకు భయపడకపోగా వారిపైనే ఎదురుదాడులకు దిగుతున్నారు కొందరు. ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న ఈ తరహా ఘటనలతో పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న కారణాలకు, చలానాలు తప్పించుకోడానికి పోలీసులపై దాడులకు పాల్పడటం ఆందోళనకు గురి చేస్తోంది. కోరుట్ల పీఎస్ కానిస్టేబుల్‌పై మందుబాబు దాడి చేయడంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. గతంలోనూ ఈ తరహా ఘటనలు కోరుట్ల నియోజకవర్గంలో చాలానే చోటుచేసుకున్నాయి. ఆగస్టు 19 మంగళవారం రోజు కోరుట్ల పట్టణంలోని తాళ్లచెరువు ప్రాంతంలో 10 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు మద్యం మత్తులో తూలుతూ అసభ్యకరంగా కేకలు వేస్తూ ఇబ్బందికరంగా ఉందని పోలీస్ స్టేషన్ 100 కి డయల్ రాగా విధుల్లో ఉన్న బ్లూటూత్ కానిస్టేబుల్ గంగాధర్, హెూంగార్డు జాహీద్ ఆ ప్రాంతానికి వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న యువకులను అక్కడ నుండి వెళ్ళమని పోలీసులు చెప్పినప్పటికీ వినకుండా మీరు పోలీసులు ఐతే ఏంటి అని మద్యం మత్తులో దాడి చేసి గాయపరిచారు. అలాగే జూన్ మాసంలో మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో వెహికల్ చెక్ అప్ చేస్తున్న కానిస్టేబుల్ పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. ఇలా ఎక్కడో ఒక చోట రక్షకులకే రక్షణ లేకపోవడంతో ప్రజల్లో న్యాయం మాట దేవుడెరుగు రక్షకులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకి దోస్తీగా మారిన రక్షకులను చులకన చేసే విధంగా మద్యం బాబులు చేసిన వీరంగాలకి పునిష్ట పెట్టేలా చూస్తే తప్పు ప్రజల్లో దానాకి వెళ్తే న్యాయం జరుగుతుందని నమ్మేట్లుగా వినిపిస్తున్నాయి. ఒకప్పుడు పోలీసు వారు వస్తున్నారు అంటే బయటకు వచ్చి చూడడానికి సైతం ప్రజలు భయపడే రోజులు ఉండేవని ఆ రోజుల్లో పోలీస్ స్టేషన్ కి వెళ్తే ఓ దేవాలయం చూసేవారని ఇప్పుడున్న రోజులలో అలాంటి రక్షకులకే రక్షణ కరువైందా అని గుసగుసలాడుతున్నారు. విధి నిర్వహణలో పనిచేస్తున్న రక్షకులకి రక్షణ కల్పించే విధంగా పోలీస్ శాఖ శాఖపరమైన నిర్ణయాలు తీసుకుని ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలని పలువురు విద్యావంతులు, మేధావులు బహిరంగంగానే మాట్లాడుతున్నారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా జడ్జి రత్న పద్మావతి**



జగిత్యాల టౌన్,ఆగస్టు 23, (ప్రజాజ్యోతి): సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో ప్రజలు విస్తృతంగా పాల్గొని, తమ పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి రత్న పద్మావతి విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, పీపీలు, న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్య లో కేసులను పరిష్కరించాలని కోరారు. రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్, సివిల్ కేసుల ను ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని అన్నారు.

పోలీస్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ల వారీగా తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. రాజీకి వీలున్న క్రిమినల్ కేసుల్లోని కక్షిదారులు భవిష్యత్తులో ప్రశాంత జీవనం కోసం తమ కేసుల పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు.జిల్లా న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, సంబంధిత శాఖలు సమన్వయంతో ఈ మెగా లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్, మొదటి అదనపు జిల్లా జడ్జి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ, డిఎస్పి లు వెంకటరమణ, రఘుచందర్ , రాములు,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

## జాతీయ మెగా లోక్ ఆధాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

**జగిత్యాల,ఆగస్టు 23, (ప్రజాజ్యోతి):** నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ మాట్లాడుతూ పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు.దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని సూచించారు .ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించగలిగామని అన్నారు. సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని,గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి చేయలని సూచించారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి.ఈ నెల 27 వ తేదీన ప్రారంభంకానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు.సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు.వినాయక మండపాల




దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు.గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయ%శీ%తో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా.గణేష్ మండపాల వద్ద,శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ తరచూ గొడవలకు పాల్పడే వారిని సంబంధిత తాసిల్దార్లు ము%శీ%దు బైండోవర్ చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు.

# "సనాతన ధర్మం మతాల మధ్య సమన్వయం, గ్లోబలైజేషన్ ప్రభావం, యువతలో ఆత్మజాగృతి"

**జగిత్యాల,ఆగస్టు 23, (ప్రజాజ్యోతి):** సనాతన ధర్మం అనేది శాశ్వత సత్యం. ఇది కేవలం ఒక మతం కాదుబీ విశ్వమానవతకు మూలం, సమస్త జీవరాశులను సమానంగా చూసే దృక్పథం. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, గీత %-% ఇవన్నీ కలిసి సనాతన ధర్మానికి పునాది. "వసుధైవ కుటుంబకం" అనే వేదవాక్యం ఈ ధర్మాన్ని విశ్వమానవతకు ప్రతీకగా నిలబెట్టింది. సనాతన ధర్మం కేవలం ఆరాధన విధానాల పరిమితి కాదుబీ ఇది నైతికత, ఆధ్యాత్మికత, సహజీవనం, ప్రకృతితో సమన్వయం, సమాజ సంక్షేమం అనే సమగ్ర దృక్పథాన్ని కలిగి ఉంది.ఇతర మతాలను పరిశీలిస్తే ప్రతిదానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఇస్లాం మతం అల్లాహ్ భక్తి, సమానత్వం, క్రమశిక్షణను ప్రతిపాదిస్తుంది. క్రైస్తవ మతం ప్రేమ, క్షమ, సేవ అనే భావనలపై నిలుస్తుంది. బౌద్ధం అహింస, కరుణ, మద్యమార్గాన్ని చూపిస్తుంది. సిక్కు మతం శ్రమ, సమానత్వం, సేవను ప్రధానంగా ఉంచుతుంది. కానీ వీటిని వ్యతిరేకించడం సనాతన ధర్మం ధోరణి కాదు. "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" అనే వేదవాక్యం సనాతన ధర్మం యొక్క సహనశీలతను, సమన్వయాన్ని ప్రతిబింబిస్తుంది. సత్యం ఒక్కటే, దానిని అన్వేషించే మార్గాలు అనేకం అన్న విశ్వదృక్పథం దీనికి ప్రత్యేకతను ఇస్తుంది.ప్రపంచం గ్లోబలైజేషన్ వలన వేగంగా మారిపోతోంది.సమాచార విప్లవం, సాంకేతిక ప్రగతి, సోషల్ మీడియా ప్రభావం, ఆర్థిక పరస్పర ఆధారితత్వం %-% ఇవన్నీ యువతను ప్రభావితం చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం చిన్నదై, మతాల మధ్య అవగాహన పెరిగింది. మరోవైపు సంస్కృతిక వేర్లు బలహీనపడే పరిస్థితి ఏర్పడింది. వినియోగ దాహం,



విలాసవంతమైన జీవనశైలి, అంధ పాశ్చాత్యానుకరణ యువతను దారి తప్పిస్తున్నాయి.అయితే గ్లోబలైజేషన్‌లోని సానుకూలతను సనాతన ధర్మం వెలుగులో నిలబెట్టవచ్చు. యువతలో ఉన్న ఆవిష్కరణ శక్తి, జ్ఞాన దాహం, విశ్వదృక్పథం సరైన దిశలో మలిస్తే సమాజానికే కాదు, ప్రపంచానికీ దోహదం చేస్తాయి. సనాతన ధర్మం ఇచ్చిన మూలసూత్రం సమతుల్యత. జ్ఞానం ఉంటే వినయం, శక్తి ఉంటే దయ, సంపద ఉంటే దానం, పదవి ఉంటే న్యాయం %-% ఇవన్నీ యువత హృదయంలో నాటాలి. అప్పుడు మాత్రమే వారి "ఇగ్నైటెడ్ మైండ్స్" సృజనాత్మక దిశగా వెలుగుతాయి.గ్లోబలైజేషన్ వలన సంస్కృతుల కలయిక, ఆర్థిక సంబంధాలు, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందుతున్నాయి. ఈ మార్పుల మధ్య యువత తమ మూలాలను, భారతీయ విలువలను మరిచి పోకుండా కాపాడుకోవడం అత్యంత అవసరం. "లోకః సమస్తః సుఖినో భవంతు" అనే సనాతన ధర్మపు సూత్రం ప్రపంచీకరణ కాలానికీ దారిదీపం.అందువల్ల నేటి అవసరం స్పష్టంగా ఉంది %-% సనాతన ధర్మాన్ని పునాదిగా చేసుకుని, అన్ని మతాల సారూప్యతలను అర్థం చేసుకోవాలి. గ్లోబలైజేషన్ తెచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. యువతలోని ఇగ్నైటెడ్ మైండ్స్‌ను సృజనాత్మక దిశలో మలచాలి. అప్పుడు మాత్రమే భారతదేశం మతసామరస్యానికి, నైతికతకు, జ్ఞానశక్తికి, ప్రపంచనాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. బండారు విజయ్ కుమార్ ఆధ్యాత్మిక బోధకుడు

సెల్ :-90303 19380

# అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు



**జగిత్యాల టౌన్,ఆగస్టు 23, (ప్రజాజ్యోతి):** జగిత్యాల లోని మినీ స్టేడియం లో 17వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈశా ఫౌండేషన్ వారు ఆగష్టు 23న నిర్వహించిన ఈ క్రీడా పోటిల్లో పురుషుల వాలీబాల్‌లో 40 జట్లు, మహిళల త్రోబాల్‌లో 18 జట్లు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ బి స్ లత ముఖ్య అతిథిగా విచ్చేసారు.కలెక్టర్ బి.ఎస్.లత గ్రామాల్లోని ప్రజలు ఈశా ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈశా గ్రామోత్సవం వంటి గ్రామీణ క్రీడా ఉత్సవాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. యువత, కిశోరులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడా ఉత్సాహంలో మునిగిపోవాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే యోగా ప్రాధాన్యతను, దాని సాంస్కృతిక విలువలతో అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, అది వ్యక్తులను సమాజాన్ని మారుస్తుందని ఆమె వివరించారు.ఆటగాళ్ళు, ఇంకా పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు.పిల్లలు సాంస్కృతిక నృత్యాలతో కలెక్టర్‌ను ఆహ్వానించి, ప్రజల దృష్టిని ఆకర్షించారు.సాంస్కృతిక అంశాలతో కోలాహలంగా గ్రామోత్సవం జరిపించారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించినది.ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలలో 22 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయి. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్(జిల్లా స్థాయి), డివిజనల్(రాష్ట్ర స్థాయి) %ఉ% ఫైనల్(దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ) – 3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్ నగదు బహుమానం ఉంటుంది. సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుంది. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు – వాలీబాల్ (పురుషులు): రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు): రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయి.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**జగిత్యాల టౌన్,ఆగస్టు 23,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జగిత్యాల అర్బన్ రూరల్ మండలాల తహసిల్దార్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పిస్తూ.సాయంత్రం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారం,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర సహాధ్యక్షుడు ఆయన నరేందర్రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల రాజశేఖర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి రామక్రిష్ణ దేవరకొండ శ్రీనివాస్ శ్రీనివాసరావు తిరుమలరెడ్డి గంగారెడ్డి చంద్రశేఖర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన కోరుట్ల సీఐ సురేష్ బాబు

**కోరుట్ల ఆగస్ట్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రంగి గ్రామానికి చెందిన సాగర్ తన కుటుంబ సభ్యులతో కలిసి జగిత్యాల వెళ్లి తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా, వెంకటాపూర్ గ్రామ శివారులో ఓ లారీ అకస్మాత్తుగా సమీపంలోని రావటంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి సాగర్ కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో జగిత్యాల నుండి తిరిగి వస్తున్న కోరుట్ల సిఐ సురేష్ బాబు క్షతగాత్రులను తన వాహనంలో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాగర్ కుటుంబ సభ్యులు క్షేమంగానే ఉన్నారని సీఐ సురేష్ బాబు తెలిపారు. ఆపద సమయంలో అండగా నిలిచి మానవత్వం చాటిన సిఐ సురేష్ బాబును స్థానికులు అభినందించారు.

## పంటలను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలి ? డిఆర్డీఓ రఘువరన్



**కొడిమ్యాల,ఆగస్ట్ 23,(ప్రజాజ్యోతి):**
పంటలను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని డిఆర్డీఓ రఘువరన్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో శ్రీ ధరణి వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహకారం సంఘం ఆరవ వార్షిక మహాసభ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ చిన్న సన్నకారు మహిళ రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని,దళారులను ఆశ్రయించకుండా పంటలను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు పద్మ,ఏపియం ఫామ్ హుస్సేన్,మేనేజర్ శ్రీధర్,ఏపియం మల్లేశం,సీసీ లు వీర కుమార్,మంగ, స్వరూప,రైతు ఉత్పత్తిదారుల పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రావణమాస నిత్యా పారయాణం

**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని పూరనిపేట డా. రాజావీర్ వారి గృహంలో ఈ శ్రావణ మాసం 30 రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లలితా మాత పారాయణం మరియు శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శనివారంరోజున శ్రావణమాసం చివరి రోజున ఎంతో వైభవంగా, సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం నిర్వహించుకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా ముగింపు చేశారు శనివారం 2025 ఆగస్ట్ 23 న ముగింపు సందర్భంగా భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమను పూరనిపేట ప్రజలు , మాతలు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హలో బిసి 42 శాతం రిజర్వేషన్లు అమలు

# ధ్యేయంగా చలో హైదరాబాద్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 23, (ప్రజాజ్యోతి)**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఈనెల 25వ తేదీన ఇందిరా పార్క్ వద్ద సత్య గ్రహ దీక్ష చేపడుతున్నట్లు బిసి సంఘాల నాయకులు శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమావేశంలో తెలియజేశారు. ఈ దీక్షకు మద్దతుగా గ్రామ, మండల, నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు మేధావులు, విద్యార్థులు,యువకులు వేలాదిగా ప్రజలు తరలి రావాలని 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా ఆర్ కృష్ణయ్య దీక్షకు సంఘీభావం తెలుపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని కోరారు. లేకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి



జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసుపెద్ది శ్రీధర్ రాజు, చిగుర్ల శ్రీనివాస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు గుంటిస్వరూప, కన్వీనర్ రవీంద్ర చారి, నగర అధ్యక్షులు అనుమాస నితిన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొనీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మనోవికాసంపై అవగాహన

### సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం

**సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)**
సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్) లో ఈరోజు ఉదయం "విద్యార్థి మనోవికాసం" అంశంపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రధానాచార్యులు కనక శ్రీ విజయ రఘునందన్ అధ్యక్షత వహించగా, సైకాలజిస్టులు బలివాడ స్వప్న, దాసరి సవిత గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతిభను, పాఠవాన్ని పెంపొందించుకొని అన్ని రంగాల్లో నైపుణ్యం సంపాదించుకోవాలని సూచించారు. అంతేకాకుండా, తమలో నిగూఢమైన జ్ఞానాన్ని వెలికితీయడం ద్వారా విద్యతో పాటు విజ్ఞానం, ఆత్మవిశ్వాసం, మనోబలం కూడా అత్యంత అవసరమని



వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్ నింపాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరిన కాంగ్రెస్ నేతలు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి, మల్కపేట రిజర్వాయర్ ను నీటితో నింపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ, "ప్రస్తుతం మిడ్ మానేరు నుండి పదవ ప్యాకేజీకి నీటిని తీసుకెళ్తున్నారు. ఇదే సమయంలో మల్కపేట రిజర్వాయర్ ను మూడు టీఎంసీల వరకు నింపితే రైతులకు మేలు కలుగుతుంది. గతంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని కొన్ని గ్రామాల్లో పంట చివరి దశలో నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంటలకు నీరు విడుదల చేయించడం జరిగింది. అలానే రిజర్వాయర్లో నీటిని నింపి ఉంచితే, అవసరమయ్యే సమయంలో రైతులకు సులభంగా నీరు అందుతుంది" అని తెలిపారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ సీఈతో మాట్లాడి నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేయించారని వెల్లడించారు. ఈ సందర్భంగా రైతుల తరపున ప్రభుత్వ విప్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లూరు బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి, ఆగస్టు 23(ప్రజాజ్యోతి):**
చొప్పదండి నియోజకవర్గంలో ఆదివారం జరిగే జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఒక ప్రకటనలో కోరారు. ఉప్పర మల్యాల నుండి మధురానగర్ చౌరస్తా వరకు 6000 మందితో భారీ ఎత్తున పాదయాత్రను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మధురానగర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న రోడ్ షోలో మీనాక్షి నటరాజన్, మంత్రులు పాల్గొంటారని తెలిపారు. మధురానగర్ చౌరస్తాలోని దళిత కార్యకర్త మేక వినోద్ గృహంలో రాత్రి బస చేస్తారన్నారు. జనహిత పాదయాత్రను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

## ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

**...జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి**

**టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-23:-** ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని లిజిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టాం కామ్) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్‌ట్రక్షన్ వర్కర్: (?19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగ సముద్రపు కాల్వకు మరమ్మత్తులు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** రైతులే శ్రమధానం చేసి పూడ్చివేతస్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పూర్తి ఖర్చులు భరిస్తామని హామీఎగువ మానేరు పొంగిపొర్లుతున్న తరుణంలో సింగ సముద్రానికి మత్తడి నీళ్లు చేరే కాల్వ దెబ్బతినడంతో, రైతులే స్వయంగా శనివారం



శ్రమధానానికి దిగారు. అధికారులు ఎస్కవేటర్ పంపిస్తామని హామీ ఇచ్చినా, అమలు చేయకపోవడంతో రైతులు పూడికతీత పనులు ప్రారంభించారు.ఈ విషయాన్ని బీఆర్ఎస్ యువనేత ఇల్లెందుల శ్రీనివాసరెడ్డి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన కాల్వ శుభ్రత, పూడిక తొలగింపు, పొదల తొలగింపుకు అయ్యే మొత్తం ఖర్చు పార్టీ పక్షాన భరిస్తామని హామీ ఇచ్చారు.ఇక శనివారం రైతులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు కలిసి 500 మట్టి బస్తాలను కాల్వ మత్తడిపై వేసి వృథా నీటిని సింగ సముద్ర చెరువుకు మళ్లించారు. తూమును మూసివేసి రెండు రోజుల్లో పూర్తి స్థాయి మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు, స్థానికులు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శుభ్రంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

**ఎంపీడీవో ఎంపీవో**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 23:** శుభ్రంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఇంటి పక్కన శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో పూర్ణచందర్ ఎంపీ ఓ మహమ్మద్ హరి పు ప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు చిన్న రాతుపల్లి మొట్లపల్లి ఎద్దులాపూర్ తదితర గ్రామాలను సందర్శించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు రోడ్లకు ఇరువైపులా గల చెట్లను తొలగించి వేయించారు నీటి నిల్వలు ఉన్నచోట గుంతలను మొరంతో నింపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు మహేందర్ రెడ్డి రాజేందర్ రాజు ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి

**మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి**

**సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.**

**డీజే లకు అనుమతులు లేవు.**

**గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం**

**వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), ఆగస్టు 23:** రామగుండం పోలీస్ కమీషనరేట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు.గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24ⅼ7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు.గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి.ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేకకార్యక్రమాలు ్వహించకూడదు.తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండాఉండేలాగా ముందుగానే చూసుకోవాలి.కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి గారు అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

